ChimataMusic.com
Patha Patala Parnasala

# పల్లవించవా నా గొంతులో

చిత్రం: కోకిలమ్మ (1983)

పాడినవారు: బాలు

సంగీతం: ఎం.ఎస్. విశ్వనాథన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

పల్లవించవా నా గొంతులో
పల్లవి కావా నా పాటలో

పల్లవించవా నా గొంతులో
పల్లవి కావా నా పాటలో

ChimataMusic.com
Patha Patala Parnasala

ప్రణయ సుధా రాధా..
నా బ్రతుకు నీది కాదా

చరణం 1:

నేనున్నది నీలోనే.. ఆ నేను నీవేలే
నాదన్నది ఏమున్నది నాలో
నీవేనాడో మలిచావు ఈ రాతిని..
నేనీనాడు పలకాలి నీ గీతిని

నేనున్నది నీలోనే.. ఆ నేను నీవేలే
నాదన్నది ఏమున్నది నాలో
నీవేనాడో మలిచావు ఈ రాతిని..
నేనీనాడు పలకాలి నీ గీతిని

ఇదే నాకు తపమని.. ఇదే నాకు వరమని

ఇదే నాకు తపమని.. ఇదే నాకు వరమని

చెప్పాలని ఉంది.. గుండె విప్పాలని ఉంది

చెప్పాలని ఉంది.. గుండె. విప్పాలని ఉంది

పల్లవించవా నా గొంతులో

పల్లవి కావా నా పాటలో

చరణం 2:

నీ ప్రేమకు కలశాన్ని

నీ పూజకు నిలయాన్ని

నీ వీణకు నాదాన్ని కానా

నే ఇన్నాళ్ళు చేసింది ఆరాధన

నీకు ఈనాడు తెలిపేది నా.. వేదన

ChimataMusic.com
Patha Patala Parnasala

నీ ప్రేమకు కలశాన్ని

నీ పూజకు నిలయాన్ని

నీ వీణకు నాదాన్ని కానా

నే ఇనాళ్ళు చేసింది ఆరాధన

నీకు ఈనాడు తెలిపేది నా.. వేదన

ఇదే నిన్ను వినమని.. ఇదే నిజం అనమని

ఇదే నిన్ను వినమని.. ఇదే నిజం అనమని

చెప్పాలని ఉంది.. గుండె విప్పాలని ఉంది

చెప్పాలని ఉంది.. గుండె. విప్పాలని ఉంది

పల్లవించవా నా గొంతులో

పల్లవి కావా నా పాటలో

ప్రణయ సుధా రాధా..

నా బ్రతుకు నీది కాదా

పల్లవించవా నా గొంతులో

పల్లవి కావా నా పాటలో

ChimataMusic.com

Patha Patala Parnasala